క్లుప్తంగా

నేడు వంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం

జి.మాడుగుల: మండలంలోని వంతాల సచివాలయం పరిధిలో గురువారం ఉదయం 9గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, సచివాలయ మండల కన్వీనర్ ఎల్.కల్యాణం తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొంటారని వారు చెప్పారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని వారు కోరారు. వంతాల సచివాయలం పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

చింతపల్లిలో ..

చింతపల్లి: మండల కేంద్రం చింతపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. వ్యాధులతో బాధపడే వారు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందవచ్చని చెప్పారు. సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఘనంగా అమృత కలశ యాత్ర



మట్టిని కుండలో నింపుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చింతపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అమృత కలశ యాత్రను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 17 పంచాయతీల్లో నాభూమి-నాదేశం నిర్వహించిన గ్రామాల నుంచి సేకరించిన మట్టిని అమృత కలశ యాత్రలో భాగంగా ఒక మట్టి కుండలో నింపారు. ఈ మట్టిని ఢిల్లీకి పంపనున్నట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఏపీవోలు లక్ష్మీనారాయణ, కొండబాబు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భవానీ మాలాధరణ



రాజవొమ్మంగిలో భవానీ మాలలు ధరించి అమ్మవారి శరణుగోష చెబుతున్న భక్తులు

రాజవొమ్మంగి : స్థానిక శ్రీరాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద బుధవారం దాదాపు 25 మంది భక్తులు భవానీ మాలలు ధరించారు. గురుభవానీలు రామకృష్ణ, శ్రీనివాస్‌లు మాలాధరణ చేశారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, భజనల్లో పాల్గొన్నారు. ఇప్పటికే మండలవ్యాప్తంగా దాదాపు వెయ్యి మందికి పైగా భవానీ మాలాధారులుండగా, దసరా పర్వదినం దగ్గర పడుతుండడంతో మాలలు ధరిస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతోంది.

రూ.60 లక్షలతో కంకుంపూడి-చెరకుంపాకల రోడ్డు



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ సుభద్ర

గూడెంకొత్తవీధి: కుంకుపూడి, చెరకుంపాకల మధ్య రూ.60 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నట్టు సర్పంచ్ సుభద్ర తెలిపారు. ఈమేరకు రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు చెరకుంపాకలకు కాలిబాట మాత్రమే ఉందని తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నిధులు మంజూరు మంజూరు చేయడంతో రోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. రెండు కిలోమీటర్ల పొడవైన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ఎంపీటీసీలు నాగమణి, రాజులమ్మ, నాయకులు అరుణ్, కృపా, చిన్నారావు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్ : ప్రజల ఆరోగ్య సంరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలోని లగిసపల్లి పంచాయతీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. రోగులకు అందజేసే మందులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల వద్దకే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించిన ఇటువంటి కార్యక్రమం గతంలో ఏ ప్రభుత్వంలో లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య సేవలు ప్రజల ముంగిటకే వచ్చాయని చెప్పారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, పాడేరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.కృష్ణారావు, వైద్యులు సర్వేశ్వరరావు, రామకృష్ణంరాజు, కాటంరాయుడు, నర్సింహరావు, ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌లు పార్వతమ్మ, బసవన్నదొర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కె.సూరిబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, ఎంపీటీసీలు రామకృష్ణపాత్రుడు, సన్యాసిరావు, పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

అడ్డతీగల: స్థానిక సచివాలయం-1 పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 306 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు నాగప్రత్యూష, స్పందన, లలితప్రియ, హిమాకర్ వైద్య సేవలు అందించారు. ఎంపీడీవో రంగారావు, జగనన్న ఆరోగ్య సురక్ష మండల కన్వీనర్ నక్కా మోహన్,అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని కె.యర్రగొండ గ్రామసచివాలయం వద్ద చవిటిదిబ్బలు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 362 మంది రోగులు వైద్యసేవలు పొందారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నరేంద్ర, దినేష్, కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : మండలంలోని వాతంగిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 279 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. సర్పంచ్ భీంరెడ్డి సుబ్బలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి శింగిరెడ్డి రామకృష్ణ, నాయకులు కొంగర మురళీకృష్ణ, రాళ్ళగడ్డ అర్జున్, జుర్రా జాన్‌బాబు, డాక్టర్లు యామిని ప్రియదర్శిని, ఉషశ్రీ, విశాఖపట్నం నుంచి వచ్చిన వైద్య నిపుణులు రవిరాజు, స్థానిక హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, సీడీపీవో దేవమణి, 104 డీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఆరోగ్య భద్రత లభిస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తానికొండ వాసు అన్నారు. గౌరీదేవిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం నందిగామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్‌లు ఇంగిలపు బేబి, నాగమణి, తానికొండ వాసు ప్రారంభించారు. ఈ శిబిరంలో 400 మందికి ప్రత్యేక వైద్యులు పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మంగేశ్వరావు, డాక్టర్లు శేషిరెడ్డి, దేవినాగ్, విష్ణుప్రియ, అనిత, హెచ్.వి. వాణి, కన్వీనర్లు చిన్ని, చిననాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: ప్రజల ఆరోగ్య సంరక్షణనే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు తెలిపారు. మండలంలోని తాజంగిలో నిర్వహించిన బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కోరాబు అనూషదేవితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోరి రవి,ఎంపీడీవో ఆశాజ్యోతి, సర్పంచ్ గోపాల్, రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్, విశ్వ, ఎంపీటీసీ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి అన్నారు. మండలంలోని ఏజీకొడేరులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 360 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు జల్లి లావణ్య, సర్పంచ్‌లు అగరం సుబ్బలక్ష్మి, ముచ్చిక నాగార్జున, సచివాలయ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ, వైద్యులు పాల్గొన్నారు.

పెదబయలు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా అందరికీ పూర్తిస్థాయిలో వైద్యసేవలందుతున్నాయని స్థానిక జెడ్పీటీసీ కూడ బొంజుబాబు అన్నారు. మండలంలోని లింగేటి పంచాయతీ కేంద్రంలో బుధవారం జరిగిన వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కాసులమ్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో 567 మందికి వైద్యసేవలందించారు. ఈ సందర్భంగా బొంజుబాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు,ఈవోఆర్డీ నర్సింగరావు, ఎంపీటీసీ మత్యకొండబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని గేదెలపాడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం ప్రారంభించిన ఈ శిబిరంలో 370 మందికి వైద్యసేవలందించారు. వైద్యులు అనూషా, శ్రీవల్లి, సౌజన్య, శివమణి, ప్రశాంత్ బాబు, డీటీ రంగారావు, ఈవోపీఆర్డీ అశోక్, వైస్ ఎంపీపీ కొండలరావు, సర్పంచ్ చిట్టిబాబు, నాయకులు కోరాబు వెంకట్, వెంకటరావు, సాంబ పాల్గొన్నారు.



లింగేటిలో రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణులు



వాతంగిలో పౌష్టికాహార ప్రదర్శన



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మత్స్యలింగం



తాజంగిలో గిరిజనులకు జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్ అందజేస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు



అడ్డతీగలలో పత్రాలు అందజేస్తున్న కన్వీనర్ నక్కా మోహన్, సర్పంచ్ చిట్టమ్మ తదితరులు



కె.యర్రగొండ గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వైద్య శిబిరం



నందిగామ వైద్యశిబిరంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ వాసు

అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం

వై.రామవరం మండల పరిషత్ సమావేశంలో సమస్యలపై చర్చ



మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కడబాల ఆనందరావు

వై.రామవరం: మండలపరిషత్ సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు గైర్హాజరుకావడంపై ఎంపీపీ కడబాల ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఆనందరావు అధ్యక్షతన బుధవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఆరునెలలకు ఒకసారి నిర్వహించే ఈసమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు హాజరుకాకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి సమావేశానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారన్నారు. ఇటువంటి సమస్య పునరావృతమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లవలసి ఉంటుందని హెచ్చరించారు. జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు హాజరు కాక పోతే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని హెచ్చరించారు.అనంతరం మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలోని సమస్యలు అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి ఎంపీపీ చర్యలు తీసుకున్నారు. అటవీశాఖ అభ్యంతరాలతో నిలచిపోయిన వై.రామవరం నుంచి మఠంభీమవరం మీదుగా గుర్తేడుకు వరకు నిర్మిస్తున్న రోడ్డు విషయమై ఆర్అండ్‌బీ, అటవీశాఖ అధికారులతో చర్చించి, ఆరోడ్డు నిర్మాణానికి మార్గాన్ని సగమనం చేయాలని అధికారులను ఎంపీపీ కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీలు వీరమళ్ళ సుబ్బలక్ష్మి, కరక వెంకటరమణ, వెలుగూరి ప్రసాదరెడ్డి, సాదాల లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు ముక్క రమణ, మండలంలోని సర్పంచ్‌లు, తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ డి.శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఐక్యత పెంపొందించేందుకు 'ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్' దోహదం

అరకులోయటౌన్: ఐక్యత పెంపొందించేందుకు ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ దోహదపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ తెలిపారు. ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో నిర్వహించిన ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్‌లో నెహ్రూ యువ కేంద్రం పర్యవేక్షణలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొని తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ విద్యార్థులు చాలా విషయాలపై అవగాహన పొందారని చెప్పారు. విద్యార్థులకు ఈ అవకాశం కల్పించిన విశాఖ జిల్లా యూత్ మేనేజర్ జి.మహేష్‌కు ప్రిన్సిపాళ్లతో పాటు ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగరాజు, వై.విజయ లక్ష్మి, ఎం.అనితా కుమారి ధన్యవాదాలు తెలిపారు.



డెహ్రాడూన్ వెళ్లి వచ్చిన విద్యార్థులు

పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షునిగా సంతోష్

గంగవరం: మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మరోసారి బిత్తరి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను రీజినల్ చైర్మన్ బిషప్ టి ప్రభుదాస్, కమిటీ ఆధ్వర్యంలో దొరమామిడిలో నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్.ఎన్.నూకరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా మడకం బాబురావు, జనరల్ సెక్రెటరీగా ఎన్.పాల్.యేసు రత్నం, ట్రెజరర్‌గా కె.ఇంద్రయ్య గౌడ్, జాయింట్ సెక్రెటరీగా ఎస్.ఎడ్వర్డ్ దొర, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వి.మనోహర్, ఏ.ఆకుల, ప్రసాద్ బాబు, సలహాదారులుగా కారం మోజెస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ టి మోజేష్ ,ఏఎస్ఆర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు బిషప్ చంటి బాబు, బిషప్ నతానియల్, రెవ భూషణం, ఏసుదాసు పాల్గొన్నారు.



పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం

బిర్సాముండా జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

చింతూరు: పాడేరులో వచ్చేనెల 14,15 తేదీల్లో జాతీయ స్థాయిలో నిర్వహించే బిర్సాముండా జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ కోరారు. చింతూరులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిమ్మసాయి, సోడె నారాయణ, శీలం తమ్మయ్య, రవి, వీరయ్య, రమణమ్మ పాల్గొన్నారు.

ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

గూడెంకొత్తవీధి: ప్రతి రైతు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి మధుసూధన్ తెలిపారు. బుధవారం దేవరాపల్లి రైతుభరోసా కేంద్రంలో ఈకేవైసీ నమోదు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ చేయించుకుంటేనే పంటనష్టంతో పాటు సంక్షేమపథకాలు అందుతాయన్నారు.



దేవరాపల్లి ఆర్‌బీకేలో ఈకేవైసీ చేయిస్తున్న ఏవో

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం



అంబవడ గ్రామంలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



చవిటిదిబ్బలులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి

గడప గడపకు మన ప్రభుత్వంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. మండలంలోని గుంటసీమ పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు థింసా నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆంధ్ర,ఒడిశా సరిహద్దు గ్రామాలైన గుంటసీమ, అంబవడ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన ఎమ్మెల్యే కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుంటసీమ, రంగిలిసింగి పంచాయతీల అభివృద్ధికి రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ పంచాయతీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రాస్తులు కలిసి గిరిజన సంప్రదాయం ప్రకారం గిడుగు, నాగలిని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాజరమేష్, ఎంపీపీ బాక ఈశ్వరి,జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాంధ్రు,వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, సర్పంచ్‌లు లక్ష్మి, నాగేశ్వరరావు, శారద, రామ్మూర్తి, సుబ్బారావు, ఎంపీటీసీలు విజయ, వరహాలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు శాంతి, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీలు శ్రీరాములు,కృష్ణారావు,బీసీ సెల్ అరకు నియోజక అధ్యక్షుడు మురళీ,లీలారాణి,కృష్ణారావు,ఉపసర్పంచ్ జగ్గునాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, వైఎస్సార్‌సీపీ నాయకులు బాక సింహాచలం, కృష్ణారావు ,నరసింహారావు, ఎంపీడీవో ఉషారాణి, అరకు సీఐ రుద్రశేఖర్, ఎస్ఐ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందించిన ఘనత జగనన్నదే: ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

వై.రామవరం: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ బాస్కర్(అనంతబాబు), రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని చవిటిదిబ్బలు గ్రామసచివాలయం పరిధిలోని తేనెకొండవీధి, చవిటిదిబ్బలు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వలే పక్షపాతం చూపించకుండా, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సీఎం అందిస్తున్నారని చెప్పారు. గతంలో వలే పథకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటింటా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే గిరిజన ప్రాంతాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. అనంతరం స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 260 గడపలను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మామిడి అప్పారావు, జిల్లా కమిటీ సభ్యులు గుడ్ల త్రిమూర్తులు, మండలంలోని సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు ఎమ్.నారాయణరావు, పి.అబ్బాయిరెడ్డి, బి.రమేష్, ఎం. భారతిబాబు, మడి బాబి, వి.తిరుపతిరెడ్డి, బి. నూకరాజు, వి.సత్తిబాబు, వి.మాధవ, కె.బాబురావు, తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ డి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాకపల్లిలో విత్తనోత్పత్తి

జి.మాడుగుల: మండలంలోని నుర్మతి పంచాయతీ వాకపల్లిలో బుధవారం విత్తనోత్పత్తి కార్యక్రమం జరిగింది. మేలు రకాల రాజ్‌మా, వలిసెల విత్తనోత్పత్తి కార్యక్రమాన్ని చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం .శ్రీనివాస్‌రావు, పి.జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఏడీఏ ప్రభాకర్, మండల వ్యవసాయశాఖాధికారి పాత్రుడు, ఎంపీఈవో ప్రశాంత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



రాజ్‌మా పంటను పరిశీలిస్తున్న చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు

విద్యార్థుల సామర్థ్యం పెంపొందేలా బోధన

అనంతగిరి: విద్యార్థుల సామర్థ్యం పెంపొందేలా బోధన ఉండాలని ఎంపీడీవో శ్రీహర్షిత్ అన్నారు. మండల కేంద్రంలోని 12 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.

ఏపీటీఎఫ్ జి.మాడుగుల మండలశాఖ నూతన కార్యవర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏపీటీఎఫ్ మండలశాఖ నూతన కార్యవర్గం

జి.మాడుగుల: మండల ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రావుల జగన్‌మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబిడి శ్యామసుదరం ఆధ్వర్యంలో జి.మాడుగుల మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా బి.సన్యాసిరావు, అధ్యక్షుడిగా కోరాబు రంజన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అంగనైని రామచంద్రుడు, ఉపాధ్యక్షులుగా అడపా నీలకంఠం, కురుసా లోహిత్ వెంకట వర ప్రసాద్, తుర్రే కల్యాణి, కార్యదర్శులుగా మోస్య రవి, మాతే స్వామినాథం, ఎస్.వి.ప్రసాద్, సాలేపు శ్రీనివాసరావు, జర్రా గణేశ్వరరావు, జిల్లా కౌన్సెలర్లుగా సమిరెడ్డి ధనుంజయ్, వి.ఎస్.ఎం.నాయుడు, ఎస్.సింహాచలం నాయుడు, గోవిందరావు, ఆడిట్ కమిటీ సభ్యుడిగా కె.రామూర్తినాయుడును ఎన్నుకున్నారు.